పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# 'స్వర్ణమ్మ'పై రాబంధులు

**నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి -తమ ఆదాయమే ముఖ్యమంటున్న ఆ నాయకులు.**

**కొందరు నాయకులు వ్యవహార శైలితో ఎమ్మెల్యే కు తలనొప్పులు**

**ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా ఇసుక అక్రమ తవ్వకాలు**

**హద్దులు దాటుతున్న తెల్లబంగారం -పట్టించుకోని అధికారులు.!**





**తిరుపతి - పెన్ పవర్ బ్యూరో, ఆగస్టు 31**



రాబంధుల కబంధ హస్తాల్లో చిక్కుకుని స్వర్ణమ్మ బంధీ అయ్యింది. విడిపించే వారు లేక కళ తప్పిపోతోంది. కనికరం లేకుండా గాయాలు చేస్తూ ఎక్కడికక్కడ సాగుతున్న తవ్వకాలతో గోతులమయమై ఇసుక రేణువులతో నిండుగా కనువిందు చేసే స్వర్ణముఖీనది రాళ్లు తేలి కళావిహీనంగా మారుతోంది. ఇక్కడి తెల్లబంగారాన్ని రాబంధుల్లా జిల్లా సరి హద్దులు దాటిస్తున్నారు. నియంత్రించాల్సిన వారు మిన్నకుండిపోతుండడంతో తెల్లబంగారం కరిగిపోతోంది. భవిష్యత్తుకు ముప్పు పొంచివున్నా పట్టించుకోకుండా తమపని తాము చేస్తూ కోట్ల రూపాయలను గడుస్తున్న విధానంపై పెన్ పవర్ ప్రత్యేక కథనం. శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఉత్తరంగా పవిత్ర స్వర్ణముఖి నది ప్రవహిస్తోంది. ఎక్కడో చిత్తూరు వద్ద పుట్టిన స్వర్ణమ్మ అక్కడి నుంచి నెల్లూరు జిల్లా నాయుడుపేట వరకు సాగి చివరగా సముద్రంలో కలిసిపోతోంది. ఈ మధ్యన రాబంధులుగా మారిన ఇసుకాసురులు స్వర్ణమ్మను దోచేస్తున్నారు. విచ్చలవిడిగా ఎక్కపడితే అక్కడ తవ్వకాలు చేస్తూ ఇసుకను హద్దులు దాటిస్తున్నారు. ప్రధానంగా పట్టణ పరిధి నుంచే అధికంగా ఇసుక రవాణా జరుగుతోంది. ఇక్కడ యధేశ్ఛగా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఇక్కడి నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రతినిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుకను పట్టణ ప్రధాన వీధుల గుండా రవాణా చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మామూళ్ల మత్తులో నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

**హద్దులు దాటించి కోట్లు గడిస్తూ...**


శ్రీకాళహస్తి మీదుగా స్వర్ణముఖి నది నుంచి ఇసుకను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. ప్రధానంగా చెన్నయ్ కు అక్రమ రవాణా జరుగుతోంది. ట్రాక్టరు ద్వారా తరలిస్తున్న ఇసుకను నిర్మాణాలు చేసుకునే వారి వద్ద నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో దూరాన్ని బట్టి ఆ మొత్తం పెరుగుతోంది. ఇది కాకుండా శ్రీకాళహస్తి శివారు, సత్యవేడు నియోజకవర్గ ప్రాంతాల వద్ద రహస్య ప్రదేశాల్లో డంపింగ్ చేసిన చోటునుంచి రాత్రి సమయాల్లో రోజుకు పది నుంచి పదహైదు టిప్పర్ల ఇసుక రాష్ట్ర సరిహద్దులు దాటించి తమిళనాడులోని చెన్నయ్ కు రవాణా చేస్తున్నట్లు సమాచారం. ఒక టిప్పరుకు నాలుగు నుంచి ఆరు ట్రాక్టర్ల ఇసుక నింపుతారు. ఈ టిప్పరు ధర చెన్నయ్ లో రూ. 1. 25లక్షలు పలుకుతోంది. ఇలా రోజుకు తరలిస్తున్న ఇసుక అక్రమ రవాణా చేయడం ద్వారానే రోజుకు రూ. 50లక్షలకుపైగా సొమ్ము చేసుకుంటున్నారు. మొత్తంగా నెలకు సరాసరినా కొన్ని కోట్ల రూపాయలను ఇసుక అక్రమ రవాణా ద్వారా సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

**కళావిహీనంగా స్వర్ణముఖి నది..**

స్వర్ణముఖీ నదిలో ఎక్కడికక్కడ సాగుతున్న ఇసుక తవ్వకాలో స్వర్ణముఖినది కళావిహీనంగా మారుతోంది. నాడు శ్రీకాళహస్తీశ్వరాలయ నిర్మాణ పనుల్లో కూలీలకు బంగారు కాసులను కానుకగా ఇచ్చి సన్నటి ఇసుక రేణువులతో కనువిందు చేస్తున్న స్వర్ణమ్మ ఇప్పుడు పూర్వవైభవాన్ని కోల్పోయి రాళ్లు తేలి కనిపిస్తోంది. ఇసుకాసురులు తమ స్వలాభాపేక్షతో చేస్తున్న తవ్వకాలతో నదిలో ఇసుక రేణువులు కనుమరుగు అవుతున్నాయి. నిర్మాణాల్లో పూతలకు ఉపయోగపడే సన్నటి ఇసుక రేణువుల కోసం భవిష్యత్తు ముప్పును కూడా పట్టించుకోకుండా వంతెనల కింద ఫిల్లర్లచుట్టూ కూడా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లోని బావులు, బోర్లలో ఇసుక ఆక్రమ రవాణాతో భూగర్భజలాలు దిగువకు పడిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకునీరుత్తెతున్న విధానంపై అంతర్యం ఏమిటో ఆ శివయ్య కే ఏరుక.

# పునబాక కార్యదర్శి పదవి విరమణ...

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 30**





తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పునబాక కార్యదర్శిగా పనిచేస్తున్న చికోలు మధు మోహన్ దాస్ పదవి విరమణ కార్యక్రమం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నాయుడుపేట ఎంపీడీవో కె. సురేష్ బాబు, పెళ్లకూరు మండలం ఎంపీడీవో ప్రమీల రాణి, పెళ్లకూరు మండలఅధ్యక్షుడు పోలం శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పెళ్లకూరు మండల ఎంపీడీవో ప్రమీల రాణి మాట్లాడుతూ వివాదారహితుడుగా ఉంటూ అంకితభావంతో విధులు నిర్వహించేవాడు అని నాకు సోదరుడు సమానముగా ఉండేవాడని ఇలాంటి వ్యక్తి పదవి విరమణ చేయడం బాధాకరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరికి పదవి విరమణ అనేది ప్రతి ఒక్కరికి తప్పదు అన్నారు. శేష జీవితము సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. మండల అధ్యక్షుడు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అందర్నీ కలుపుకొని పోవడంతో పాటు స్నేహపూర్వకంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేసే వ్యక్తి ఈరోజు పదవి విరమణ చేస్తున్నాడంటే బాధాకరంగా ఉంది అన్నారు. వారు ఆయురారోగ్యాలతో శేష జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నాయుడుపేట ఎంపీడీవో కె. సురేష్ బాబు మాట్లాడుతూ గతంలో ఈ మండలంలో పనిచేసేటప్పుడు మధు మోహన్ దాస్ విధి నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అంకితభావంతో విధులు నిర్వహించేవారు అని కొని ఆడారు మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు, మండల సిబ్బంది, గ్రామాల నాయకులు, సర్పంచులు ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన మధుమోహన్ దాస్ మాట్లాడుతూ 27 ఏళ్ల విధి నిర్వహణలో 22 సంవత్సరాలు ఈ మండలంలో పలు గ్రామాలలో పని చేయడం జరిగింది. ఇక్కడ గ్రామాలలో ఉన్నటువంటి నాయకులు, ప్రజలు, ఈ మండలంలో ఉన్నటువంటి అధికారులు, సిబ్బంది వారి సహాయ సహకారాలతో పనిచేయగలిగానని వారి అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఇంతమంది ఆత్మీయులను, ఈ మండలాన్ని వదిలి వెళ్ళడం చాలా బాధాకరంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఎంపీడీవో ప్రమీల రాణి, నాయుడుపేట ఎంపీడీవో కె. సురేష్ బాబు, మండల అధ్యక్షుడు పోలం రెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా, ఎంఈఓ శంకరయ్య, డి ఎల్ డి ఓ రమణయ్య, బియ్యపు గోవిందరెడ్డి, లింగమ నాయుడు, కొణిదల బాలచంద్ర నాయుడు, కె.వి నాయుడు, దట్టం అరుణమ్మ, పోలయ్య, ఉదయ్ కుమార్ ఆయా గ్రామాల సర్పంచులు, మండల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా లోని అతిపెద్ద కెనాల్‌ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కింది

**హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాను సస్యశ్యామలం చేస్తున్న ముఖ్యమంత్రి**

**నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కై ముఖ్యమంత్రి ఆరాటం**

**రాష్ట్ర జలనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**కుప్పం, ఆగస్టు 3ఇ0 పెన్ పవర్**









ఆసియా లోని అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.శనివారం మధ్యాహ్నం కుప్పం మండలం పరమ సముద్రం చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన జల హారతి బహిరంగ సభలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి మాట్లాడుతూ . . ఆసియా లోని అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాను ముఖ్యమంత్రి సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కై ముఖ్యమంత్రి ఆరాట పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కరువు ప్రాంతమైన రాయలసీమ ను రతనాలసీమగా మార్చాలని నాటి స్వర్గీయ నందమూరి తారకరామ రావు నుండి, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి వరకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, కేసి కెనాల్, హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి, మైలవరం, జీడిపల్లి, గొల్లపల్లి, చిత్రావతి, తదితర జలాశయాలకు అత్యంత నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. 1999 జూలై 9 న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా హంద్రీ నీవా కాలువ పనులు భూమి పూజ జరిపారని, తిరిగి ఆయన చేతుల మీదుగా పూర్తి చేసి కుప్పం నీరందించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. 738 కి.మీ ల పొడవున హంద్రీ నీవా కాలువకు 732 మీ ల ఎత్తుకు 27 లిఫ్ట్ ల ద్వారా ఆసియాలోనే అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసి అభినవ శ్రీకృష్ణదేవరాయులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిలిచారని అభివర్ణించారు. ఓటు వేసేవారు అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. గత పాలకులు తమ 5 సం.ల పాలనలో ఏనాడో ఒక తట్ట మట్టిని కూడా వేయలేదని, వారి విధ్వంసకర పాలనలో పోలవరంతో పాటు డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయ్యిందని, అన్నమయ్య, పులిచింతల గేట్లు కొట్టుకుపోయింది, హెచ్ ఎన్ ఎస్ ఎస్ మోటారు బిల్లు లను కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. తద్వారా రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ నిలిచారన్నారు. సినిమా సెట్టింగ్ లతో హంద్రీ నీవా కాలువ ప్రారంభించి హెలికాప్టర్ వరకు వెళ్ళే లోపే కాలువలో నీరు ఇంకిపోయిందని దుయ్యబట్టారు. అలాగే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్ట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టిన రోజున శ్రీకారం చుడితే ఎన్నికలకు ముందు పనులు పూర్తి చేయకనే జాతికి గత ముఖ్యమంత్రి అంకితం చేశారన్నారు. వారిదంతా అబద్ధపు సంక్షేమన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత ను తీసుకున్న ముఖ్యమంత్రి కి రాయలసీమ ప్రాంత ప్రజలు అండదండలందించాలన్నారు. 19 నియోజకవర్గాల్లోని ప్రతి చెరువుకు నీరందించాలన్నారు. ఆయన మంత్రివర్గంలో తాను పని చేయడం తన భాగ్యమన్నారు.

కోట్లమంది జీవితాలను మార్చిన,మారుస్తున్న ముఖ్యమంత్రి. కుప్పం ప్రజల కల సాకారమైన వేళ జ ఎన్టీఆర్ సంకల్పంను సాకారం చేసిన ముఖ్యమంత్రి ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్ ఎం ఎల్ సి మాట్లాడుతూ కోట్లమంది జీవితాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్చుతున్నారన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ కృష్ణా జలాలను హంద్రీ నీవా ద్వారా కుప్పం కు తీసుకురావడం జరిగిందన్నారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ సంకల్పం చేస్తే హంద్రీ నీవా ద్వారా జలాలను తెచ్చేందుకు సంకల్పం చేస్తే దాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సాకారం చేశారన్నారు. 2014-19 లో 87 శాతం పనులు పూర్తికాగా తరువాత వచ్చిన వై సి పి ప్రభుత్వం కోర్టు లో కేసులు వేసి పనులు ఆపారన్నారు. ప్రజా సంక్షేమం కోరని వారు పనులను ఆపితే భగీరథ ప్రయత్నానికి మించి శ్రీశైలం నుండి 1200 అడుగుల ఎత్తులో ఉన్న కృష్ణా జలాలను కుప్పానికి తెప్పించి కుప్పం దాహార్తిని సాగునీటిని అందించిన అభినవ భగీరథునిగా నిలిచారన్నారు. కృష్ణా జలాలు పారామసముద్రానికి తెచ్చిన రోజుని సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజుగా అభివర్ణించారు. ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి చెరువుకు నీరు అందించేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించాలన్నారు. ప్రతి పొలానికి ఈ నీరు చేరుతుందని, కలసికట్టుగా అందరం పని చేసి కుప్పం ప్రాంతాన్ని అగ్రగామిగా నిలపాలన్నారు.

**ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను భవిష్యత్ తరాలు గుర్తించుకుంటాయి- ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు**

చిత్తూరు ఎం.పి మాట్లాడుతూ. . శ్రీశైలం నుండి 735 కి.మీ ల ప్రయాణం చేసి చివరి మైలు కుప్పం లోని పరమసముద్రం కు కృష్ణా జలాలు చేరిందన్నారు. తద్వారా వ్యవసాయం చాలా బాగా పెరగడమే కాకుండా భూగర్భ జలాలు కూడా పెరుగుతుందన్నారు. కుప్పం నియోజకవర్గం లోని 530 చెరువులకు నీరు చేరాలన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు గా రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తూ కేంద్రప్రభుత్వం నుండి ఎన్నో నిధులను రాష్ట్రానికి ముఖ్యమంత్రి తీసుకొస్తున్నారన్నారు. భవిష్యత్ తరాల వారు సి ఎం లాంటి వ్యక్తి చేసిన అభివృద్ధి గురించి మాట్లాడు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్.ప్రద్యుమ్న, జలవనరుల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి. సాయి ప్రసాద్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జే సి విద్యాధరి, కడా పిడి వికాస్ మర్మత్, పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమరనాథ్ రెడ్డి,ఏపిఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం నాయుడు,జిల్లా అధికారులు, కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**కార్యక్రమం అనంతరం..:** సభా వేదిక సమీపం లో కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుప్పం ప్రకృతి దర్శిని వాహనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి కుప్పం ప్రకృతిదర్శిని బ్రౌచర్ ను ఆవిష్కరించారు. కుప్పం పురపాలక సంఘం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథం ను పరిశీలించారు.బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి మరియు పరిశోధనా సంస్థ,కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ వ్యాధి అవగాహన మరియు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి సంబంధించిన కార్యక్రమంలో భాగంగా సంచార స్క్రీనింగ్ వాహనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.

# వైసీపీ మహిళానేతపై కూటమి నేతల దాడి?



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 30**

పలమనేరు నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలం గంగ్రాజుపల్లి పంచాయతీ ఆలకుప్పం గ్రామంలో వైసీపీ మహిళా నేతపై కొంతమంది కూటమి నాయకులు దాడిచేశారని నియోజకవర్గ వైసీపీ నాయకులు ఆరోపించారు.ఈమేరకు శనివారం భాదితులను పలమనేరు ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పదవుల కోసం,పాత కేసు గురించి రాజీకీరాలేదని అల్లరి మూకలను పంపించి నియోజకవర్గ వైసీపీ మహిళా ఆధ్యక్షురాలు కవితపై దాడి చేశారన్నారు.ఇటువంటి దాడులు చేయడం హేయమైన చర్య అని, ఇలాంటి సంస్కృతి పునరావృత్తం కాకుండా అధికారులు చూడాలని నాయకులందరూ ముక్తకంఠంతో ఖండించారు.ఇందులో నాయకులు ప్రహ్లోద, చంద్రప్ప,బాగారెడ్డి,చెంగారెడ్డి,గిరిరాజరెడ్డి, మంజునాథ్ రెడ్డి,రెడ్డి ప్రసాద్,ఈశ్వర్,మనోజ్ రెడ్డి,ఎర్రబెల్లి శ్రీనివాస్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన సురక్ష పథకం పై అవగాహన కల్పించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది





**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 31 :**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని యార్లపూడి గ్రామంలో ఈరోజు పల్లం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రైతులు,మహిల్లకు ప్రధానమంత్రి జన సురక్ష పథకం మరియు ఈకేవైసీ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెళ్ళాం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శివమనంది రెడ్డి, యార్లపూడి సర్పంచ్ రఘు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ బత్తేమ్మ.... మొదలైన బ్యాంక్ సిబ్బంది, రైతులు, మహిళలు పాల్గొన్నారు. మేనేజర్ మాట్లాడుతూ రైతులు వారి పాసుబుక్ లతో సంబంధించిన ఈ కేవైసీ బ్యాంకుల్లో తప్పక చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి ప్రధానమంత్రి సురక్ష యోజన బీమా పథకం చేసుకోవాలని ఇది ఒక ప్రమాద బీమా అని ఈ భీమా మీ కుటుంబానికి రక్షణ కల్పిస్తుందని తెలిపారు దీని వయోపరిమితి 18 నుంచి 70 ఏళ్ళు ఉంటుందని కావున ప్రతి ఒక్కరు ఈ పథకం ఉపయోగించుకోవాలని తెలిపారు.

## పేదలను ఇబ్బంది పెడితే సహించేదిలేదు... ఎమ్మెల్యే డాక్టర్ పాశిం





**గూడూరు, పెన్ పవర్ ఆగస్టు 30:**

గూడూరు ఏరియా హాస్పిటల్‌లో డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు. సదరన్ సర్టిఫికెట్ మంజూరులో అవకతవకలు జరుగుతున్నాయన్న సమాచారం తన దృష్టికి వచ్చిందని, పేదలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే అసలు సహించబోమని స్పష్టం చేశారు. హాస్పిటల్ అభివృద్ధి కోసం కావలసిన సదుపాయాలు, తీర్మాణాలు, భవిష్యత్ ప్రణాళికలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించబడింది.

# ధన దాహం తీరలేదా ప్రతాప్ రెడ్డి

## నన్ను హతమార్చేందుకే రౌడీలతో కత్తులు పంపించావు

**కావలి :పెన్ పవర్ – (ఆర్సీ ఇంచార్జ్ ) ఆగష్టు 30**

నన్ను హతమార్చందుకే రౌడీలతో కత్తులు పంపించావు. మీ ప్రభుత్వంలో ధ్వంసం చేసిన పైలాన్ అప్పటి కేసే ఇప్పుడు వెలికి తీశామన్నారు. శనివారం ముసునూరు లో ఉన్న టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పు చేసారు కాబట్టి శిక్షణ అనుభవించారాని తెలిపారు. ఎమ్మెల్యే గా నేను ఏడాది పాలనలోనే ప్రజల మన్ననలు పోదనని కోపమా అని ఎద్దేవా చేశారు. ఒక్క కేసు లేని నిప్పుని నేను,16 కేసులలో జైలుకు పోయి వచ్చిన దొంగలు మీరని ఎమ్మెల్యే అన్నారు. కాకాని, చంద్రశేఖర్ రెడ్డిమీ బాగోతం తెలుసు అన్నారు. మాజీమంత్రి కాకాని, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కి మాస్ వార్నింగ్ ఇచ్చారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా దోచుకున్న సరిపోలేదా ప్రతాపరెడ్డి నన్ను హతమార్చి కావలి ని దోచుకుందామనుకుంటున్నావా ని రౌడీయిజాన్ని గత ఎన్నికల్లో ప్రజలు అణిచివేసిన సిగ్గు రాలేదన్నారు. గత ఐదు రోజులుగా జరుగుతున్న పరిణామాలు కావలి ప్రజలు అందరు గ్రహిస్తున్నారన్నారు. ఎన్నో ఆర్థిక నేరాలు చేసి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి ప్రజల సొత్తు దోచుకుంటే దానిని ఎక్కడ వెలికితిస్తానని భయంతో, ఒక్క సంవత్సరంలోనే కావలిలో 250 కోట్లు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజల్లో మాజీ ఎమ్మెల్యే ఉనికి కోల్పోతారని భయంతో రౌడీలను పిలిపించి అన్నవరం క్వారీలో నా ఉనికి తెలుసుకొని హతమార్చాలనుకున్నది వాస్తమన్నారు. అది తెలుసుకోకుండా 16 కేసుల్లో జైలుకు పోయి వచ్చినా కాకాణి గోవర్ధన్ రెడ్డి కావలి కి వచ్చి మాట్లాడి మమ్మల్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిన్నటి రోజున కావలి పై దాడి చేయాలని కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, కారుమూరు నాగేశ్వరరావు 100 కారులో రౌడీలతో రావాలని చూడడం దుర్మార్గపు చర్య అన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మీ విద్యా సంస్థల్లో జరుగుతున్న అవినీతి బాగోతాలు మాకు తెలుసు అవి బయట పెట్టాల్సి వస్తుందన్నారు. తుమ్మలపెంట లో జల్ జీవన్ మిషన్ పగలగొట్టి మాపై బురద జల్లాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది మీరు కాదా అని మండిపడ్డారు. మీరు రావాలనుకుంటే నాకు ఫోన్ చేయండి నేనే వచ్చి ముందుగా మీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి కాలేజీ, స్కూలు, కళ్యాణ మండపం, ఇల్లు లో జరిగిన అవినీతిని నేను చూపిస్తాను





తర్వాత నేనే అన్నవరం క్వారీకి తీసుకువెళ్లి మీకు నా ఫైలు జిప్పు తీసి చూపిస్తా, క్వారీని ఇప్పి చూపిస్తానన్నారు. ఇప్పటికైనా తప్పు తెలుసుకుని అవినీతి చేసిన మీ మాజీ ఎమ్మెల్యే ని లొంగిపోయి శిక్ష అనుభవించమని చెప్పండి. లేకుండా ఇలాగే ప్రెస్ మీట్ లు పెట్టి రెచ్చగొట్టే మాటలు మాట్లాడితే మా కావలి ప్రజలు రెండు లక్షల డెబ్బైవేల మంది రెచ్చిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కావలి అభివృద్ధికి ముందు వరుసలో ఉందన్నారు. 14 నెలలలో 287 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసామన్నారు. ప్రతిపక్షం పాలకపక్షని అండగా ఉండి సరైన సూచనలు చేయాలన్నారు. నన్ను నమ్మి నకు ఓటు వేసిన ప్రజలు, నన్ను నమ్మి ఎమ్మెల్యే గా అవకాశం ఇచ్చిన చంద్రబాబు కోసం ఇన్ని రోజులు మౌనంగా ఉన్న అన్నారు. 2018 లో మా యువ నాయకుడు నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభమైన అమృత పైలాన్ ను కక్షపూరితంగా వైసిపి కూల్చివేసిందన్నారు. గత ప్రభుత్వంలో నమోదై మూలన పడేసిన కేసును కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దోషులను గుర్తించారన్నారు. ఎన్ని అవమానాలు చేసిన అహింస మార్గంతో ముందుకెళ్తామని తెలిపారు. ప్రతాప్ కుమార్ రెడ్డి బాధ ఆక్రోషం అభివృద్ధిని చూసే ఊర్వలేక దాడులకు తెగబడుతున్నారన్నారు. ప్రతి పది రోజులకు ఏదో ఒక కార్యక్రమంతో కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయాలని చూస్తున్నారన్నారు. ఇటీవల తుమ్మలపెంటలో జలజీవన్ మిషన్ పైలాన్ వైసీపీ కూల్చివేసి మాపై నేట్టాలని చూశారన్నారు. అది విఫలం కావడంతో జలదంకి (మం) అన్నవరం క్వారిలో నన్ను హతమార్చాలని ప్రయత్నించారన్నారు. ఇద్దరు రౌడీ షీటర్లు ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత సిబ్బంది డ్రోన్ కెమెరాతో కత్తులతో నా క్వారీలోకి వచ్చారన్నారు. నాపై హత్యాయత్నానికి వచ్చిన నలుగురికి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రతి పది నిమిషాలకు ఒకసారి ఎందుకు ఫోన్ చేశారన్ని ప్రశ్నించారు. అన్నవరం క్వారీపై ఎన్నికల ముందు 143 కోట్ల ఫైన్ వేస్తే వైసిపి ప్రభుత్వంలో కడిగిన ముత్యంలో బయటికి వచ్చానని తెలిపారు. కావలికి ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న అన్నవరం క్వారీకి ఏమిటి సంబంధం అన్నారు.క్వారి పై నా అనుమతి లేకుండా రావటానికి వారెవరు గట్టిగా ప్రశ్నించడం జరిగింది. మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డికి సవాల్ విసిరారు. కడనూతల ఆర్ ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, ఆర్ఎస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతాప్ కుమార్ రెడ్డి ఇల్లు,కళ్యాణ మండపం తనిఖీలు చేసి రెవిన్యూ రికార్డులు చూసిన తర్వాత నా క్వారీకి నేనే తీసుకెళ్తా అని ఎమ్మెల్యే తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కాకానిని అనుమానించానంటే నా కారులోనే అన్నవరం వారికి కాకాని తీసుకెళ్తానాని బాహాటంగా పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి కళాశాలలకు మున్సిపాలిటీ పన్నులు ఎగ్గొట్టిన వ్యక్తి అన్నారు. ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల లీక్ లో ముద్దాయి చంద్రశేఖర్ రెడ్డినాని తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి కళాశాలలో మానభంగాలు జరిగిన అఘాయిత్యాలకు చర్చకు సిద్ధమా అని బహిరంగంగా సవాల్ విసిరారు.

# నాయుడుపేటలో వినాయక ఉట్టి మహోత్సవం





**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 30**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్ లో నాయుడుపేట వినాయక చవితి కమిటీ ఆధ్వర్యంలో భారీ సినిమా సెట్టింగులతో శోభాయమానంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం శనివారం ఉట్టి మహోత్సవ కార్యక్రమం కమిటీ సభ్యులు నిర్వహించారు.వినాయక చవితి పర్వదినం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ఇక్కడ వినాయక విగ్రహం వద్ద వైభవంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ,తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు.ఇప్పటికే ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు,నాయుడుపేట పట్టణ సిఐ బాబీ లతోపాటు పార్టీలకతీతంగా పలువురు నాయకులు, అధికారులు పట్టణ ప్రముఖులు, వేలాదిమంది ప్రజలు దర్గా రోడ్ లోని వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదం పొందారు. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన ఉట్టి కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా సెప్టెంబర్ నాలుగో తేదీన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం అంగారంగ వైభవంగా నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్ జె జువెలర్స్ అధినేత, టిడిపి నేత పోట్లపూడి రాజేష్, ఉత్సవ కమిటీ సభ్యులు భారతాల సాయిరామ్ కిషోర్,గోనుపల్లి గురుమూర్తి,బల్లి కుమార్,ఆవుల సుధాకర్ బయ్యా రమేష్,బయ్యా రామారావు,దేవత గోపి,శంకర్లాల్, సొల్లేటి రమేష్, చింతం రెడ్డి మురళి, స్టాలిన్, డిటిడిసి సురేష్,వెంకయ్య,నజీర్,దయాకర్ సత్య,రామకృష్ణ, రాఘవ,మధు,మౌనేష్, సొల్లేటి మోహన్ పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దురలవాట్లకు దూరంగా ఉండేలా యువతను కట్టడిచేయాలని వినతి

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 30**

దురలవాట్లకు దూరంగా ఉండేలా యువత ను కట్టడిచేయాలని ఎస్సీ జేఏసీ నాయకులు సి.ఐ. మురళీమోహన్ కు విన్నవించారు.పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి మోహన్ ను శనివారం మండల ఎస్సీ జేఏసీ నాయకులు కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు పలు సమస్యలను విన్నవించుకున్నారు.మండల పరిసర ప్రాంతంలో యువత గంజాయి మరియు మత్తుపదార్థాలకు బానిసై జీవితం నాశనం చేసుకొంటున్నారని,అలాగే కొంతమంది విద్యార్థులు స్కూళ్లకు, కాలేజీలకు ఎగ్గొట్టి దురలవాట్లకు బానిసలయ్యారని ఇటువంటి వారిపై ప్రత్యేకమైన దృష్టి ఉంచాలని కోరారు.అప్పుడే తమ బిడ్డలపై పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశయాలకు న్యాయం జరుగుతుందని సిఐ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ప్రధానంగా మండల ఎంపీ కోటూరు ఎస్సీకాలనీ గ్రామపెద్ద



ఎం.బాలాజీ,టిడిపిజిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్,ఎస్సీ జేఏసీ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కెపి చంద్రకుమార్, ఎంఎస్పి సురేష్ కుమార్ కార్తీక్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో క్షుద్ర పూజల కలకలం

**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, ఆగష్టు 31**

శ్రీకాళహస్తిలో క్షుద్ర పూజ కలకలం ఆలస్యంగా వెలుగు చూసింది. ముక్కంటి ఆలయానికి అనుబంధమైన భరద్వాజతీర్థంలో క్షుద్రపూజలు జరిగినట్లు ఆనవాళ్లు ఉన్నాయని స్థానికులు తెలుపుతున్నారు. భరధ్వాజేశ్వర సామి ఆలయం వద్ద మట్టితో ఒక గట్టు ను ఏర్పాటు చేసి, దానిపైన పసుపు, కుంకుమ ఉన్న ఆనవాళ్లు చూస్తుంటే, పోయిన





అమావాస్య రోజు పూజలు చేసినట్లుందని స్థానికులు చెపుతున్నారు. ఆలయ సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా, ఇక్కడ ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయని, గతంలో శ్రీ గంధం చెట్టును దుండగులు నరికి తీసుకుని వెళ్లిన సంఘటనలు జరిగాయని, సెక్యూరిటీ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని, దీనిపై ఇప్పటికైనా ఆలయ అధికారులు చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరిలో పాజిటివ్ వ్యవహారించండి : మౌలానా రేహాన్

**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 31 :**



సమాజంలో నేడు మంచిని ఆస్వాదించటం మానేసి తప్పులను వెతకటం, చెడును ప్రచారం చేయటమే లక్ష్యంగా మారిందని హాఫీజే ఖుర్ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మసీద్లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన మాట్లాడుతూ నేడు పాజిటివ్ గా ఆలోచించే వారు కరువయ్యారన్నారు. ఇది సమాజానికి ఎంతో చేటు అన్నారు. మన ప్రవక్త సొల్లె అలా సొల్లం నిత్యం ఇలాంటి విధానాలతో కాపాడమని అల్లాహ్ ను ప్రార్దించే వారన్నారు. మనం నేడు 'యుగాంతంలో' ఉన్నాము. కాబట్టి మోసాలు, వేరొకరిలో చెడును వెతకటం పరిపాటిగా మారిందన్నారు. నాడు ప్రవక్త ఎప్పుడూ ఇంటికి వచ్చినపుడు చిరునవ్వుతో ఇంటిలో అడుగు పెట్టె వారని వివరిస్తూ నేడు మనం బయటు నవ్వులతో గడుపుతూ ఇంటిగమ్మంలో అడుగుపెడుతూనే ప్రపంచంలోని కష్టాలన్నీ మన మీదే ఉన్నట్లు వ్యవహారిస్తామని వివరిస్తూ ఈ విధానాలు మారాలన్నారు.

## డప్పు కళాకారుల డిమాండ్లు నెరవేర్చండి



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 31 :**

రాష్ట్రంలోని డప్పు కళాకారుల న్యాయపరమైన డిమాండ్లను కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య విజ్ఞప్తి చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శనివారం డప్పు కళాకారుల సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుల్లయ్య హాజరయ్యారు. గతంలో చంద్రబాబు దళిత తేజం పేరిట డప్పు కళాకారులను ఆదుకుంటామని చెప్పి అన్యాయం చేశారని విమర్శించారు. జగన్ ప్రభుత్వం సైతం చంద్రబాబు బాటలోనే నడిచిందని మండిపడ్డారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ దేవాలయాలలో డప్పు కళాకారులకు సభ్యత్వం కల్పించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో డప్పు కళాకారులకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్హులైన డప్పు కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. గుర్తింపు కలిగిన డప్పు కళాకారులకు బస్సుల్లో, రైళ్ళలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రతి డప్పు కళాకారునికి ప్రభుత్వం ఇల్లు కట్టించాలనీ, వ్యవసాయం చేసుకోవడానికి రెండెకరాల పొలం ఇవ్వాలని సూచించారు. జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫార్సులు వెంటనే అమలు చేయాలనీ, నిబంధనలతో పని లేకుండా అర్హులైన వారందరికీ సెల్ఫ్ డిక్లరేషన్ తో పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 29వ తేదీన శ్రీకాళహస్తి వేదికగా జరిగే జిల్లా ప్రథమ డప్పు కళాకారుల మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పెంచలయ్య, సంక్రాంతి వెంకటయ్య, దాసరి జనార్ధన్, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

# కావలి అగ్రికల్చర్ మార్కెటింగ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం






**కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 30**

కావలి అగ్రికల్చర్ మార్కెటింగ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం మద్దూరుపాడు లో ఉన్న ఏఎంసీ మార్కెట్ యార్డులో పిఏ సి యస్, ఏఎంసి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా పోతుగంటి అలేఖ్య, వైస్ చైర్మన్ గా శ్రీనివాసులు తోపాటు మరో 13 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఏఎంసీ నూతన చైర్మన్,డైరెక్టర్లను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగం కోసం గిట్టుబాటు ధర లేనప్పుడు, వారికి ధైర్యం కల్పించాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కోరారు.1964 మార్కెటింగ్ చట్టం ప్రకారం ప్రతి నియోజకవర్గంలో ఏఎంసీ కొత్త కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేంత వరకు ఆరు నెలల పాటు ఉచితంగా గోడౌన్లను ఇస్తారు అని ఆరు నెలలు దాటిన తర్వాత 20 పైసల వడ్డీతో ఇంకా కొంతకాలం కూడా గోడౌన్లలో రైతులు పండించిన పంట ఉంచుకునే అవకాశం కల్పిస్తారు అన్నారు. పంటల రూపేణా కొంత సెస్‌ను వసూలు చేసి, ఆ మొత్తాన్ని రైతాంగం కోసం ఖర్చు చేస్తారు అని గోడౌన్స్ నిర్మాణం, పశువులకు టీకాలు వేయించడం, రైతులను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఏ పంటలు వేస్తే అనుకూలంగా ఉంటుందో సెమినార్ల ద్వారా తెలియజేస్తారు అన్నారు. కావలి ఏఎంసీలో భూసార పరీక్షలు చేయించుకోవడానికి ఒక విభాగం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కావలి నియోజకవర్గంలో భూసార పరీక్షల ద్వారా రైతులకు తగిన సూచనలు ఇవ్వడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చని సూచించారు. మద్దూరుపాడు సొసైటీ ద్వారా వచ్చే సెస్‌లో 20 శాతం కావలి ఏఎంసీ ద్వారా ఖర్చు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కావలి మార్కెటింగ్ యార్డ్‌లో ఇప్పటికే రూ. 16 కోట్లు ఉన్నాయని కొత్త గోడౌన్ల నిర్మాణానికి నివేదికలు ప్రారంభించినట్లు తెలిపారు. ఏఎంసి చైర్మన్ గా బాధ్యత చేపట్టిన అలేఖ్య కు మున్సిపాలిటీని నడిపిన అనుభవం ఉంది కాబట్టే ఆమెను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ ఏఎంసి చైర్మన్ గా ప్రకటించడం జరిగిందన్నారు. కొత్త గోడౌన్ల నిర్మాణానికి కావలితో పాటు, బోగోలు, అల్లూరు మండలాల్లో కూడా నివేదికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కోరారు. అతి తొందరలో ఇక్కడ నీటిని టెస్ట్ చేసే కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మద్దూరుపాడు సహకార సొసైటీ ద్వారా రైతన్నకు ఉపయోగపడే పనులు చేస్తారని, వారికి సేవలు అందిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఏఎంసీ చైర్మన్ అలేఖ్య ఆధ్వర్యంలో కావలి మార్కెటింగ్ అభివృద్ధి చెందుతుందని, ఆమె కష్టపడతారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, రూరల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు ఆవుల రామకృష్ణ, ఉప్పల వెంకట్రావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, కండ్లగుంట మధుబాబు నాయుడు, మరియు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, అధికారులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిఐగా పదోన్నతి పొందిన వెంకటరమణ (గబ్బర్ సింగ్)కు పేటలో ఘన సన్మానం



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 30**

ఆయనకు అవినీతి అంటే ఆమడ దూరం గా ఉండాలి. నిజాయితీగా సేవలందించడమే ఆయన ఆశయం. ఆయన పేరు తురక. వెంకటరమణ అలియాస్ గబ్బర్ సింగ్. ఈయన గత ఐదేళ్ల క్రితం నాయుడుపేట ఎస్సైగా విధి నిర్వహణలో పేద ప్రజలకు నేనున్నానంటూ సేవలందించారు. ఆయనకు తెలిసిందల్లా నిజాయితీ పోలీసుగా వ్యవహరించడమే ఆయన లక్ష్యం. ఈ ప్రాంతం నుండి గుంటూరు జిల్లా మాచర్ల ప్రాంతంలో ఎస్సైగా పనిచేస్తూ, సిఐగా పదోన్నతి రావడంతో నాయుడుపేట లోని ఆయన అభిమానులు, స్నేహితులు శనివారం నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా సన్మానించారు. సూళ్లూరుపేట, నాయుడుపేట పట్టణాల్లోని అభిమానులందరూ పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి, ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రత్యేకించి రెండు పట్టణాల్లో జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న మీడియా సోదరులు ప్రత్యేకంగా సత్కరించి సన్మానం చేశారు.


## కలవకూరులో పౌర హక్కుల దినోత్సవం




**పెళ్లకూరు,పెన్ పవర్, ఆగస్టు 30**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల పరిధిలోని కలవకూరు దళితవాడ నందు శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా పెళ్ళకూరు మండల తాసిల్దార్ సిహెచ్ హరికృష్ణ ఘనంగా పౌర హక్కుల దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సిహెచ్ హరికృష్ణ మాట్లాడుతూ దళితవాడల్లో వారు ఎదుర్కొన్నటువంటి సమస్యలు ప్రభుత్వం నుంచి వారికి వస్తున్న నిధులు ఉపయోగించుకోవలసిన మౌలిక వసతులపై అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఆ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలి అన్న ఆంసములపై వారికి వివరించారు ఈ కార్యక్రమంలో వీఆర్వో వంశీ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యాయ కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఉపరాష్ట్రపతి..... వెంకయ్య నాయుడు.





**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 30**

వెంకటాచలం మండలంలోని చవటపాలెం పంచాయితీ సరస్వతి నగర్ వద్ద ఉన్న ప్రాచీనతెలుగు విశిష్ట అధ్యయ కేంద్రాన్ని శనివారం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సందర్శించారు. ఆయనకు అధ్యాయన కేంద్రానికి సంబంధించిన వారు ఘనంగా ఆహ్వానం పలికారు. కేంద్రంలో ఉన్న చిత్రపటాలను మాజీ ఉపరాష్ట్రపతి పరిశీలించారు. అనంతరం కేంద్రానికి సంబంధించిన సమాచారాలను ఆయన అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ..... తెలుగు భాష అంటే నాకెంతో ఇష్టం, తెలుగువాడిగా పుట్టినందుకు, తెలుగు వాడిగా మాట్లాడుతున్నందుకు, తెలుగువాడిగా వెలుగులోకి వచ్చినందుకు నేను ఎంతో గర్వపడుతున్నా అన్నారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం నావంతు కృషి చేశానని తెలిపారు. ఎవరికైనా మాతృభాష మీద ప్రేమ ఉంటుంది అది సహజం. నాకు మాత్రం అది కాస్త ఎక్కువ వుందన్నారు. నేటి తరానికి మాతృభాష యొక్క ప్రాధాన్యత గురించి చెప్పే పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. ఆంధ్రులు ఆరంభసూరులు అనే అపవాదు తప్పని నిరూపించుకోవాలి అంటే తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యామంత్రి కేంద్ర ప్రభుత్వం కూడా నడుం మిగిల్చాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతి పదవి అనంతరం వస్తున్న పింఛనులో ఐదు లక్షలు రూపాయలను ప్రాచీన విద్యా కేంద్రం అభివృద్ధి కొరకు త్వరలోనే అందజేస్తానని ప్రకటించారు. చివరగా ప్రాచీన అధ్యయన కేంద్రం సంచాలకులు మాడభూషి సంపత్ కుమార్ రచించిన కృష్ణ రాయల కీర్తి అలాగే ప్రభల జానకి రచించిన హరికథ సాహిత్య సింధు అనే పుస్తకాలను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. అక్షర విద్యాలయంలో ఉన్న సోమ ఇన్స్టిట్యూట్ ను సందర్శించారు. సోమ ఇన్స్టిట్యూట్లో వివిధ కోర్సులో శిక్షణ పొందుతున్న విద్యార్థులను పలకరించారు.

## చెత్త నిర్వహణపై మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించండి -కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 30**

తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు, నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు చెత్త తరలించే వాహనాల్లో మైకుల ద్వారా అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు సూచించారు. శనివారం నగరంలోని 30,31 వార్డుల్లో పరదాల వీధి, రామచంద్ర పుష్కరిణీ, జ్యోతి థియేటర్ కూడలి, నెహ్రూ నగర్, కావమ్ గుడి వీధి, ఐ ఎస్ మహల్, ఉర్దూ స్కూల్ వీధి, బ్రహ్మంగారి గుడి తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను కార్పొరేటర్ కల్పన, అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వీధికి చెత్త సేకరణకు వెళ్ళే వాహనాల్లో మైకుల ద్వారా చెత్త వేరు చేసి ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలిసేలా తెలియజేయాలని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకు పోయిన చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. నైట్ షెల్టర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డి.ఈ.లు మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## 18ఘనంగా స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ సమావేశం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ

**కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )ఆగస్టు 30**

కావలి మండలం టీచర్ల కాంప్లెక్స్ మీటింగ్ శనివారం కావలి పట్టణంలోని వెంగళ్ రావు నగర్ లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ బండి గోవిందయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా 1 క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఎస్ జి టి, మరియు ఎస్సీ,లు వేరు వేరు గదులలో కూర్చొని లాంగ్ ఆబ్సెంట్ నియంత్రణ మరియు విద్యలో వెనుకబడిన విద్యార్థి, విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి యొక్క విద్య ప్రమాణాలను మెరుగుపరచుట ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వారి యొక్క సబ్జెక్టు నందు వారికి ఇచ్చినటువంటి హ్యాండ్ బుక్ నందు మోడల్ లెసన్ ప్లాన్ మీద ఆన్లైన్ శిక్షణ మరియు ఎస్ఎస్సి పబ్లిక్ ఎగ్జామినేషన్ సబ్జెక్టు పరంగా బ్లూ ప్రింట్ మీద ఆన్లైన్ శిక్షణ . అసెస్మెంట్ బుక్లెట్ ను పూర్తి చేయు విధానము మీద ఆన్లైన్ శిక్షణ పైన తెలిపినటువంటి అంశాలను సమగ్రంగా తెలుసుకోవడం మరియు చర్చించడం జరిగినది.

## క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి

### -ఎమ్మెల్యే డాక్టర్ పాశిం




**గూడూరు, పెన్ పవర్ ఆగస్టు 30:**

టీఎస్ గ్రూప్స్ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రాంగణంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం గెలుపొందిన జట్టుకు గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్‌కుమార్ బహుమతులు అందజేశారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదలతో పాటు టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో గూడూరులో క్రీడాభివృద్ధి కోసం తాను అన్ని విధాలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాభిమానులు, ఆటగాళ్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రగతి సేవాసంస్థ వితరణ



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 30:**

గూడూరు పట్టణంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బండి ధనంజయ రెడ్డి సహాయ సహకారాలతో కిట్ల పంపిణీ జరిగింది. సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యక్షుడు బండి ధనంజయ రెడ్డి సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారనీ అన్నారు.డాక్టర్ల సూచనల మేరకు వ్యాధిగ్రస్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల మురళి నాయుడు, మెడనూరు సురేష్ రెడ్డి, కేఆర్ఎం రామరాజు, రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్, డివిఎంసి సభ్యులు వెంకటేశ్వరరావు, కోటా వెంకటేశ్వర్లు, తూపిలి యశ్వంత్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాపులూరు సర్పంచ్‌గా ఎన్నికైన సంగీతం సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 30**

నాయుడుపేట మండలంలోని కాపులూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సంగీతం సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు.కాపులూరు సర్పంచిగా ఎన్నికైన బూదూరు భూదేవమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దీనితో డిపిఓ,ఎంపీడీవో కే సురేష్ బాబు,డిప్యూటీ ఎంపీడీవో మల్లు గోపాల్ ఆదేశాల మేరకు వార్డు సభ్యుల సహకారంతో కార్యదర్శి గోపాలయ్య ఉప సర్పంచ్ గా ఉన్న సంగీతం సుబ్రహ్మణ్యం ను సర్పంచ్ గా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు,అధికారులు సర్పంచ్ గా ఎన్నికైన సంగీతం సుబ్రహ్మణ్యం కు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి,శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి,అప్పాడి సుబ్బరాయులు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# కెజిబివి విద్యాలయాలలో వసతి గృహం, తరగతుల గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర






**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 30**
మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాల ఆవరణలో నిర్మించిన కేజీబీవీ టైప్-4 బాలికల వసతిగృహాన్ని అలాగే మండల కేంద్రమైన సిఎస్పురంలో కేజీబీవీ వద్ద ఇంటర్మీడియట్ విద్యార్థినుల కోసం 1.25 కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదులను శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా రంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యాభ్యాసానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థినులు కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా షీఫ్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి, జిసిడిఓ హేమలత, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య , విద్యాశాఖా ధికారులు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, మండల టిడిపి సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్, యన్ సి మాలకొండయ్య, రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జాబ్ బాషా, శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, మాజీ సర్పంచ్ దౌలత్ బాషా, మాజీ ఎంపిటిసి తిరుపతయ్య, చావా సుబ్బయ్య, కోనంగి వెంకట కొండయ్య, పావలి తిరుపతయ్య ఆయా గ్రామ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన గురువు కి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సత్కారం



**పెన్ పవర్, ఆగస్టు 30,సంతమాగులూరు:**
ఏల్చూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు పల్లెపోగు విజయలక్ష్మి ఈనెల 31న ఉద్యోగవిరమణ చేయనున్నారు. ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు (1996లో ఐదవ తరగతి బ్యాచ్ ) ఆధ్వర్యంలో శనివారం మండలం లోని ఎల్చూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోఉపాధ్యాయురాలు విజయలక్ష్మికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తమకు అక్షర జ్ఞానం ప్రసాదించి, ఉన్నతికి కారకులైన విజయలక్ష్మి మేడంని సత్కరించుకోవడం గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మీ భావి జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆమె శిష్యులు ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత హెచ్ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ 24 ఏళ్ల క్రితం నా దగ్గర చదువుకున్నామని గుర్తు చేసుకొని నేడు గురుతర బాధ్యతగా తనను సత్కరించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఇంతకన్నా ఓ ఉపాధ్యాయుడికి ఏమి కావాలని ఆనందం వెలిబుచ్చారు. ఈకార్యక్రమం లో పూర్వ విద్యార్థులు బలపునూరి సుబ్బారెడ్డి, బీర్నీడి విక్టర్ జాషువా, కొలిశెట్టి సురేష్, వినుకొండ శరత్ బాబు, కుంచాల కళ్యాణ్, నాసర్ వలి, బూదాల ఏసుదాసు, ఎస్.నాగూర్ సిద్ధిక్, మస్తాన్ వలి, అన్నలూరి గంగాధర్, నాగమల్లి బాలకృష్ణ, పోలెబోయిన కోటేశ్వరరావు, వల్లెం లక్ష్మయ్య, ఇసుకపల్లి దావీదు, పూనూరి నాగార్జున రెడ్డి, సిరిపురపు వెంకటరెడ్డి, సన్నెగంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్టూరులో అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన నిరుపేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 30:**
నిరుపేదల ఆకలి తీర్చేందుకే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మార్టూరులో అన్న క్యాంటీన్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి శనివారం శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల రూపాయలతో అన్న క్యాంటీన్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. పేదలకు పట్టెడం పెట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలలో క్యాంటీన్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలకు నాణ్యమైన మంచి భోజనం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లపై వైసీపీ ప్రభుత్వం విషం చిమ్మిందన్నారు. చంద్రన్న పాలనలో పేదలు రాష్ట్రవ్యాప్తంగా మూడు పూటలా సంతోషంగా భోజనం చేస్తున్నారని పేర్కొన్నారు.

## 8వ వార్డు కౌన్సిలర్ ఈదురు చెంగమ్మ ఆధ్వర్యంలో గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 30**
సూళ్లూరుపేట పట్టణంలోని 8 వ వార్డు నాగరాజు పురం లో కౌన్సిలర్ ఈదురు చెంగమ్మ భర్త వెంకటస్వామి దంపతుల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.వినాయక స్వామిని దర్శించుకోవడానికి నాగరాజు పురం కు విచ్చేసిన ఎమ్మెల్యేను నాగరాజు పురం యూత్ ఆహ్వానించడం జరిగింది. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, మాజీ ఎంపీపీ పిట్ల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పచ్చ మాధవ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుదిరి పెంచలయ్య, వార్డు టిడిపి నాయకుడు పూరి చెంగయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేగ ప్రసాద్, ఆర్ట్ శ్రీను, కొండలరావు, శ్రీధర్ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యలూరివారిపల్లి బస్సు షెల్టర్ ప్రారంభించిన దాత బేరి వివేకానంద రెడ్డి కుటుంబ సభ్యులు

### కార్యనిర్వాహకులు సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 30**
మండల పరిధిలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో బేరి వివేకానంద రెడ్డి తల్లిదండ్రులు బేరి శ్రీనివాసులురెడ్డి, రత్తమ్మ, కుమారుడు వెంకటేశ్వర రెడ్డి జ్ఞాపకార్థం ప్రజల సౌకర్యార్థం కొత్తగా నిర్మించిన ప్రయాణికుల బస్సు షెల్టర్ ను శనివారం బేరి వివేకానంద రెడ్డి సౌక్యశ్రీ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు గ్రామ సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సొంత నిధులతో బస్సు షెల్టర్ నిర్మాణం చేపట్టటం అభినందనీయమని, బస్సు షెల్టర్ నిర్మాణం వల్ల గ్రామంలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు.అత్యాధునిక వసతితో ప్రయాణికులు కూర్చోవడానికి ప్రత్యేక ఏర్పాట్లతో ఈ బస్టాండు నిర్మించబడిందని తెలిపారు గ్రామంలోని ప్రజల కొరకు నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా దాతలు బేరి వివేకానంద రెడ్డి సౌక్యశ్రీ మరియు కార్యనిర్వాహకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ప్రజల ప్రయోజనార్థం కొరకు ఏర్పాటుచేసిన బస్సు షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 30**
జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ పి. అరుణ్ బాబు, జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ కె. శ్రీనివాసరావు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కే.మధులత, తహసిల్దార్ కె.గోపాల్ రావు, ఆధ్వర్యంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ కె. చంద్రశేఖర్, ఏవో సిహెచ్ ఆదినారాయణ మరియు మండల వ్యవసాయ అధికారి ఐ. శాంతి నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్ నందుగల శ్రీనివాస తిరుమల ఫర్టిలైజర్స్ షాపు నందు శనివారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్ లు పరిశీలించడమైనది. యూరియా భౌతిక నిల్వలు వ్యత్యాసం ఉన్నందున 108 బస్తాలకు అమ్మకాలను నిలుపుదల చేయడమైనది. ఎరువుల డీలర్ వద్ద వారు అమ్మకం జరిపిన రైతుల యొక్క అడ్రస్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని, ఎరువులను అధిక ధరలకు విక్రయించిన, ఇతర రాష్ట్రాలకు అమ్మకం జరిపిన సంబంధిత డీలర్ పై ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం చట్టపరమైన చర్యలు



తీసుకొనడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ పి. అరుణ్ బాబు హెచ్చరించారు.

## డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహనా

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 30**
ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థుల కు శనివారం నాడు డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన, డాక్టర్ బ్లెస్సి సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ.ఎస్.ఎ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమం లో గౌరవ అతిథిగా అహ్మద్ జాని, సిఐ, ఎస్సీ ఎస్టీ సెల్ బాపట్ల, ముఖ్య అతిథిగా జగదీష్ నాయక్ , క్రైమ్ బ్రాంచ్ డిఎస్పీ, బాపట్ల హాజరయ్యారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మాట్లాడుతూ డ్రగ్స్ కి బానిసలు అవ్వకుండా ఉండేందుకు ఈ డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అహ్మద్ జాని , సిఐ బాపట్ల మాట్లాడుతూ ఈగల్ క్లబ్ ఏ విధం గా పని చేస్తుందో తెలిపారు. "డ్రగ్స్ వద్దు బ్రో", "నో డ్రగ్స్ నో టెన్షన్" అనే నినాదాలు చేశారు. చిన్న వయసులోనే డ్రగ్స్ కి అలవాటు పడి చాలా మంది వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ వాడటం వలన వచ్చే అనర్థాలు విద్యార్థులకు తెలిపారు. ముఖ్య అతిథిగా జగదీష్ నాయక్ , క్రైమ్ బ్రాంచ్ డిఎస్పీ, బాపట్ల విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఎప్పుడూ సానుకూలమైన ఆలోచనా విధానాలు కలిగి, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలి అని కోరారు. డ్రగ్స్ ద్వారా చాలా మంది అక్రమంగా సంపాదించాలి అనుకుంటున్నారు అని, కాని అది మంచి పద్ధతి కాదు అని అన్నారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులచే డ్రగ్స్ కి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అదే విధంగా శక్తీ యాప్, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ మొదలగు విషయాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించడం జరిగింది. డాక్టర్ బ్లెస్సి సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ.ఎస్.ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్, టీచింగ్ అసోసియేట్స్, ఇతర బోధన మరియు బోధనతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## సంచార, అర్థసంచార జాతుల విముక్త దినోత్సవంలో డాక్టర్ చంద్రప్ప





**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 31 :**
భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 30న (శనివారం) విజయవాడలోని ది వెన్యూ ఫంక్షన్ హాల్ ఆవరణలో స్ఫూర్తి పేరిట సంచార, అర్థసంచార జాతుల విముక్త దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రప్ప హాజరయ్యారు. ఓబీసీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ నాయకత్వాన నిర్వహించిన ఈ సభలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంచార మరియు అర్థసంచార జాతుల చరిత్రాత్మక పోరాటం, బ్రిటిష్ ప్రభుత్వం విధించిన క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ వల్ల ఎదుర్కొన్న అన్యాయాలు, స్వాతంత్ర్యం అనంతరం జరిగిన మార్పులు, ఇప్పటికీ ఉన్న సమస్యలు ఈ సభలో విస్తృతంగా చర్చించబడ్డాయి. ఈ వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.